


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 16 జూన్ 2025 పేజీలు 9


# విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు

- మెరుగైన విద్య కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తాం
- విక్టోరియా మెమోరియల్ స్కూల్‌కు 5 కోట్లు నిధులు మంజూరు
- మెమోరియల్ హెూమ్‌లో.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



సరూర్ నగర్,మేజర్ న్యూస్: విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన తన పుట్టినరోజు సందర్భంగా కొత్తపేటలోని విక్టోరియా మెమోరియల్ ఆర్ ఫాన్స్ హోమ్ లో విద్యార్థులు,అధికారులు,స్థానిక నేతలను ఉద్దేశించి ప్రసంగించారు.విద్య ద్వారానే మానవ వనరులు మెరుగుపడి తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం అన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న విద్యారంగా నికి ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం అన్నారు.రాష్ట్రంలోని ప్రతి బిడ్డ ప్రపంచంతో పోటీపడేలా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స తో విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల్లో 200 కోట్ల పెట్టుబడితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు.మొదటి దశలో 11,600 కోట్లతో 100 పాఠశాలలు నిర్మిస్తున్నాం,విలువైన విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్

మిగతా 2లో

# ప్రజా సేవకే నా జీవితం అంకితం

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సేవకే నా జీవితం అంకితమని, మూడుసార్లు నన్ను నమ్మి నాకు ఓటు వేసి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిలబెట్టిన నియోజకవర్గ ప్రజలందరికీ ఎల్లవేళల రుణపడి ఉంటానని, నిరంతరం ప్రజా సంక్షేమం అభివృఎద్ధి కోసమే కృఎషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ ఎం.ఎన్.రెడ్డి నగర్ కాశీ విశ్వేశ్వర ఆలయ కమ్యూనిటీ హాల్ నందు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయంతో మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచిన కెపి.వివేకానంద్ ని సన్మానిస్తూ సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని కార్యక్రమ నిర్వాహకులు గజమాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేసిన అభివృఎద్ధి, చేపట్టిన సంక్షేమాన్ని చూసి నిండు మనసుతో నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం పునః నిర్మాణ పనులకు ముందుకు వచ్చి తమ తోడ్పాటునందిస్తున్న దాతలను ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎన్. రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, టెంపుల్ కమిటీ చైర్మన్ ఎస్. గోవర్ధన్ రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి భరత్, దేవాలయ ప్రధాన కార్యదర్శి శివరాం రెడ్డి, కోశాధికారి రాము, కాలనీవాసులు లక్ష్మి మోహన్, మోహన్ రావు, సంజీవరావు, చంద్రారెడ్డి, హరికృఎష్ణ, కిరణ్ కుమార్, బాల శ్రీనివాసమూర్తి, చంద్రశేఖర్, నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే నాగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, సంపత్ గౌడ్, బాల మల్లేష్, ఆటో బలరాం, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు ఇంద్రా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# జి.ఓ 118 కన్వీనియన్స్ డీడ్‌లను ఆపింది కాంగ్రెస్ నాయకులు

- జి.ఓ బోగస్ అంటు చేస్తున్న ప్రచారం తగదు
- కాంగ్రెస్ నేతలు చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- చిత్త శుద్ధి ఉంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ సమస్యకు పరిష్కారం చూపాలి
- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅప్పటి బారాస ప్రభుత్వం ఎల్బీనగర్ ప్రజల భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన జి.ఓ 118 ను ఆపింది కేవలం కాంగ్రెస్ నేత మధు యాష్కి గౌడ్ అని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆరోపించారు. బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్‌లో రిజిస్ట్రేషన్ ల పరిష్కారం కోసం అప్పటి అధికా రులు మంత్రి కేటీఆర్, ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్థిస్థాయిలో చర్చించి గజానికి 250 రూపాయలు చెల్లించి కన్వీనియన్స్ డీడ్‌లు అందించామ న్నారు. ఎన్నికల కోడ్ రావడంతో దరఖాస్తు చేసుకున్న వారిలో 25 శాతం మందికి అందించలేకపోయా మన్నారు. జి.ఓ 168, 2020 మున్సి పల్ చట్టం ప్రకారం జిహెచ్ఎమ్‌సి పరిధిలో అనుతులు లేని నివాసాలకు రిజిస్ట్రేషన్ చేయకూడదని పొందుపరిచారు. దీంతో 2009 లో రిజిస్ట్రేషన్ ఆగిన తర్వాత ఇంటి అనుమతులు లేకుండా నిర్మించుకున్న వారికి సమస్యలు తలెత్తాయన్నారు. కన్వీనియన్స్ డీడ్‌లు పొందిన వారి కి ఇంటి అనుమతులు, గృహ రుణాలు, రిజిస్ట్రేషన్ లు కూడా జరుగుతున్నాయని తెలిపారు. జి.ఓ బోగస్, ఎన్నికల స్టంట్ అంటూ ప్రచారం చేస్తున్న మధు యాష్కి గౌడ్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి అని హితవు పలికారు. మోసం అయితే ఎల్బీనగర్ బాధిత కాలనీల ప్రజలకు భరోసా ఇచ్చి ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఇబ్బందిగా ఉన్న జి.ఓ నెంబర్ 168 ను సవరించాలని, లేదా జి.ఓను పూర్తిగా రద్దు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో

# విశ్వభారతి లా కాలేజీలో ఘనంగా ఫేర్వెల్ వేడుకలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : విశ్వభారతి లా కాలేజీలో సీనియర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు వేడుకలు జరిగాయి. జూనియర్ విద్యార్థులు వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ జి. రామ్ ధాన్, విశ్వభారతి లా కాలేజీ కరెస్పాండెంట్ రవి అనంత, ప్రిన్సిపాల్ డాక్టర్ భవానితో పాటు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వేడుకలు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. ముందుగా జూనియర్ విద్యార్థులు సీనియర్లకు జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులు నృత్యాలు, పాటలు, లఘు నాటికలతో ఆహూతులను అలరించారు. సీనియర్ విద్యార్థులు తమ కళాశాల అనుభవాలను పంచుకుంటూ, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా విశ్వభారతి లా కాలేజీ కరెస్పాండెంట్ రవి అనంత మాట్లాడుతూ, విశ్వభారతి లా కాలేజీ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా, అన్ని రంగాల్లోనూ రాణించాలి. న్యాయవాద వృత్తిలో నిజాయితీ, నిబద్ధతతో పనిచేసి సమాజానికి సేవ చేయాలి అని ఆకాంక్షించారు. అలాగే, విద్యార్థులకు భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం చివరలో, జూనియర్లు ఏర్పాటు చేసిన ప్రత్యేక విందుతో వీడ్కోలు వేడుకలు ముగిశాయి.ఈ కార్యక్రమం అధ్యాపకులు గురుమూర్తి, రమ్యశ్రీ, తేజ, కీర్తి, తేజశ్రీ మరియు సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసిందని పలువురు విద్యార్థులు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల ముఖాల్లో సంతోషం, కొంత విచారం ఒకేసారి కనిపించాయి. కళాశాలలో గడిపిన మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ, ఉద్విగ్న వాతావరణంలో వేడుకలు ముగిశాయి.

# విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు

**మొదటి పేజీ తరువాయి :** స్కూల్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడుతాము అన్నారు. విక్టోరియా మెమోరియల్ స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు వెంటనే ఐదు కోట్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ట్రాన్స్కో శాఖలోని సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి ఈ కేటాయింపులు చేస్తున్నట్టు వెల్లడించారు. నిధులు వెంటనే విడుదల చేస్తాం ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన విక్టోరియా మెమోరియల్లో చదువుకుంటున్న అనాథ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జి.ఓ 118 కన్వీనియన్స్ డీడ్‌లను ఆపింది కాంగ్రెస్ నాయకులు

**మొదటి పేజీ తరువాయి :** ప్రభుత్వానికి వినయంగా వినతి పత్రాలతో విజ్ఞప్తులు చేస్తున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోతే మా విశ్వరూపం చూపిస్తామని, సమస్య పరిష్కారం అయ్యే వరకు విశ్రమించమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చేందుకు ప్రభుత్వం మెడలు వంచి అందరికి కీన్వీనియన్స్ డీడ్‌లు అందేలా చూస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కాలనీల వాసులకు భరోసా ఇచ్చిరు. ఈ సమావేశంలో ఎస్.కె.డి నగర్ కాలనీ సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తమ్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ దన్‌రాజ్, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, శ్రీపురం కాలనీ అధ్యక్షులు ముత్యంరావు, శ్రీ రాంనగర్ కాలనీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, సాగర్ కాంప్లెక్స్ ఫేస్-2 అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం చైర్మన్ సోమిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాధవరం నర్సింహ్మారావు, ముద్దగౌని సుమన్‌గౌడ్, అనిల్ చౌదరి, సుధాకర్ యాదవ్, ముద్దగౌని సతీష్‌గౌడ్, మునగాల రాఘువేందర్‌రావు, శ్రీనివాస్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది : పగడాల యాదయ్య




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సిపిఎం పార్టీ నిరంతరం పేద ప్రజల కోసం పనిచేసే పార్టీ అని సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. శేరిలింగంపల్లి, గండిపేట్ మండలాల ముఖ్య కార్యకర్తల శిక్షణ తరగతులను గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నిరంతరం పేదల కష్టాలపై పోరాటం నిర్వహిస్తూ పాలకపక్ష ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం నిర్వహించే పార్టీ సిపిఎం మాత్రమే అని ఆయన అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా పరిపాల ఉన్నప్పటికీ ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం కేవలం ప్రజల మధ్య విభజన తీసుకొస్తూ తన పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు.రోజురోజుకీ నిత్యవసరాల ధరలు పెరిగిపోతున్నాయని ప్రజల జీవన ప్రమాణాలు మాత్రం పెరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాటం చేసిన నాయకులను దేశద్రోహులనే ముద్రవేస్తూ అనేక నాయకులను జైలుకు పంపారని గుర్తు చేశారు. కార్మికులను పూర్తిగా వారి హక్కులను కాలరాసే విధంగా లేబర్ కోడ్ బిల్లులను తీసుకొచ్చి కనీస వేతనాలు, అమలు కార్మిక సంఘం పెట్టుకునే హక్కులను కాలరాస్తుందని తెలిపారు. భవిష్యత్తు సిపిఎం కార్యకర్తలు రాజకీయ చైతన్యం పెంపొందించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తే దానిపై కఠినమైన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, జగదీష్, జిల్లా నాయకులు శోభన్, మాణిక్యం, ప్రవీణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హై టెన్షన్ వైర్లు తెగిపడి ఇద్దరు వ్యక్తులు, కుక్క మృతి



హయత్ నగర్, మేజర్ న్యూస్: 11 కెవి హై టెన్షన్ వైర్లు తెగిపడి ఇద్దరు వ్యక్తులు, కుక్క మృతి చెందిన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాగర్ రింగ్ రోడ్డు ప్రాంతంలో చోటుచేసుకుంది. ఎస్సై శేఖర్ రెడ్డి వివరాల ప్రకారం.. సాగర్ రింగ్ రోడ్ నుంచి వనస్థలిపురం వైపు వచ్చే రహదారి పక్కన ఉన్న 11 కెవి హై టెన్షన్ లైన్ వైర్లు సమీపంలోని గుడి పక్కనే పడిపోయాయి. అక్కడే పడుకున్న ఇద్దరు వ్యక్తులు (ఒక మహిళ, ఒక పురుషుడు) , కుక్క పై వైర్లు పడ్డాయి. దీంతో అక్కడ చెలరేగిన మంటల్లో కుక్క అక్కడికక్కడే పూర్తిగా దగ్ధమైంది. ఆ ఇద్దరు వ్యక్తులపై పడడంతో తలభాగాలు కాలిపోగా వారు కప్పుకున్న రగ్గు శరీరాలకు అంటుకుపోయింది. ఇదే విషయాన్ని గమనించిన ఓ వ్యక్తి 100కు కాల్ చేసి చెప్పడంతో డ్యూటీలో ఉన్న ఎస్ఐ శేఖర్ రెడ్డి సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి వెళ్లారు. వెంటనే విద్యాశాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చి, మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. విద్యాశాఖ వారిని ఘటనపై ఆరా తీయగా, వైర్ తెగిపడిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ఉస్మానియా ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ రక్తదాత దినోత్సవ వేడుకలు







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచ రక్తదాత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ ఆధ్వర్యంలో రక్తదాత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ మాట్లాడుతూ రక్తదానం చేయడంవల్ల,ప్రాణాపాయస్థితిలోనున్న వ్యక్తి ప్రాణాలను కాపాడినట్లు అవుతుందని,రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు. కనీసం ఏడాదిలో ఒకసారైనా తమ రక్తాన్ని దానం చేసేందుకు ముందుకువస్తే, ఎంతో మంది ప్రాణాలను కాపాడినట్లు అవుతుందన్నారు. రక్తదానం చేస్తే ఏదో అవుతుందనే భయాన్ని పారద్రోలాలని, రక్తదానం చేయడంవల్ల ఆరోగ్యానికి ఏలాంటి ప్రమాదం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్,ఆర్.ఎం.ఓ.-1 డా. జయకృష్ణ,ఆర్.ఎం.ఓ. డా. అనుషా,సి.ఏ.ఎస్. డా. శ్రీకాంత్,డా. ప్రవళిక,సీనియర్ రెసిడెంట్ డా. జాహ్నవీలు విచ్చేసి,రక్త దానం చేయడంవల్ల కలిగే లాభాల గురించి, రోగుల సహాయకులకు అవగాహన కల్పించి,ఆసుపత్రి పరిసరాల్లో ప్రత్యేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎల్. తరపున నిర్మాణ్ ఆర్గనైజేషన్, మెడికోస్ బ్లడ్ డోనర్ క్లబ్‌లు పాల్గొన్నాయి.

## మన ఆలోచన సమితి ఆధ్వర్యంలో కురుమబస్తీలో జెండాను ఆవిష్కరించిన గౌరవ అధికార ప్రతినిధి ఎన్. దేవేందర్‌జీ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃమన ఆలోచన సమితి నాంపల్లి మండలంలోని కురుమ బస్తీలో సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. కేశవ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమితి గౌరవ అధికార ప్రతినిధిగా ఎన్. దేవేందర్‌జీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. కేశవ్ కుమార్,మాస నర్సింహా,అర్జున్‌సింగ్,ఆశోక్, శ్రీహరి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి. కేశవ్ మాట్లాడుతూ బి.సి.లను చైతన్య పరిచేందుకు రాష్ట్రం అంతటా మన ఆలోచన సమితి తరపున ప్రత్యేకంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

# ఘనంగా కార్వాన్ ఆర్య సమాజ్‌లోని సుభాష్‌చంద్రబోస్ కమ్యూనిటీహాల్‌లో యోగాసనాల కార్యక్రమం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్వాన్ ఆర్య సమాజ్‌లోని శ్రీవిశ్వాంజనేయ భక్త సమాజం టెంపుల్ ట్రస్ట్,కార్వాన్ యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో భారతీయ యోగా సంస్థ తరపున విజయ వర్మ తరపున ఆదివారం ఉదయం 5.00 గంటలనుంచి 7.00 గంటలవరకు నిర్వహించిన యోగాసనాల కార్యక్రమంకు విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా యోగ గురువులు సునీత,శ్రీశైలం,మనోజ్,మహేష్‌లు పాల్గొని ప్రత్యేకంగా యోగాసనాలు ప్రదర్శించి, యోగా చేయడంవల్ల కలిగే లాభాల గురించి వారికి వివరించారు. ఈ క్రార్యక్రమంలో గంజి రఘునాథ్, సంఘం అధ్యక్షులు శ్రీధర్,మధుతోపాటు యోగ సాధకులు తదితరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, యోగాసనాలను ప్రదర్శించారు. .



# హెల్తీ మ్యాన్-హ్యాపీ ఫాదర్' క్యాంపెయిన్ ప్రారంభించిన ఒయాసిస్ ఫెర్టిలిటీ

## అపోహలు తొలగిస్తూ..అవగాహన కల్పించి వారికి సాధికారిత కల్పించడమే లక్ష్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశం లో ప్రముఖ ఫెర్టిలిటీ చెయిన్ అయిన ఒయాసిస్ ఫెర్టిలిటీ..'ఒయాసిస్ జనని యాత్ర' క్యాంపెయిన్ విజయవంతంగా ముగించుకున్న తర్వాత, వంధ్యత్వం అందుబాటులో ఉన్న చికిత్స ఎంపికల గురించి 'అవగాహన పెంపొందించడం' పట్ల తన నిబద్ధతను కొనసాగిస్తోంది.ఫాదర్స్ డే సందర్భంగా "హ్యాపీ ఫాదర్స్-టు-బి డే"అనే మరో ప్రత్యేకమైన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. "హెల్తీ మ్యాన్- హ్యాపీ ఫాదర్" అనే థీమ్ తో మగవారి లో వంధ్యత్వ సమస్యల గురించి అవగాహన కల్పించడం సంతానం పొందడంలో మగవారి పాత్ర గురించి ఈ కార్యక్రమ లక్ష్యంగా ఉంది. ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్ క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య ఎమ్ ఇతర ప్రముఖుల సమక్షంలో,ముఖ్య అతిథి ఎ రాములు ,అదనపు డిసిపి,హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా,శనివారం తెలంగాణలోని అన్ని ఒయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రాల్లో ఉచితంగా ఫెర్టిలిటీ స్క్రీనింగ్ పరీక్షలు చేయడంతో పాటు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది కోసం ఉచితంగా సీమెన్ అనాలసిస్ (వీర్య విశ్లేషణ) పరీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి రావు మాట్లాడుతూ, "వంధ్యత్వాన్ని అనాదిగా స్త్రీలకు సంబంధించిన సమస్యగానే చూస్తున్నారు, పురుషుల ఫెర్టిలిటీ సమస్యలను గురించి మాట్లాడకుండా వాటిని విస్మరిస్తున్నారు. ఈ పద్ధతిని మార్చడానికి %-% ఈ విషయంగా నిశ్శబ్దాన్ని ఛేదించడానికి,అలాగే ఈ విషయంలో ఉన్న అపోహలను తొలగించడానికి 'హెల్తీ మ్యాన్-హ్యాపీ ఫాదర్'ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఫెర్టిలిటీ అనేది ఉమ్మడి బాధ్యత, పురుషులు విశ్వాసంగా,మద్దతుతో ముందుకు సాగాల్సిన సమయం ఇది. అవగాహన, సైన్స్ ఆధారిత సంరక్షణ అందుబాటు లో ఉన్న వనరుల ద్వారా.. పురుషులు తమ ఫెర్టిలిటీ ప్రయాణాన్ని విజయవంతం చేసుకునేలా మేం సాధికారత కల్పిస్తాం అన్నారు .ఫాదర్స్ డే సందర్భంగా, ఐకమత్యంతో బలమైన,ఆరోగ్యకరమైన కుటుంబాలను సృష్టించడానికి మనమంతా కలిసి పనిచేద్దాం."అని పిలుపునిచ్చారు.ఆధారాల ఆధారిత పరిష్కారాలతో మూల కారణాలను పరిష్కరించడం ద్వారా,ఆరోగ్యకర మైన కుటుంబాలను బలమైన భవిష్యత్తును నిర్మించడం లో మేం సహాయపడగలం" అని ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్ క్లినికల్ ఎంబ్రియాలజీస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య ఎమ్ అన్నారు. పురుషులు వారి పునరుత్పత్తి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించేలా చేసి,కుటుంబాలను నిర్మించడంలో సహాయపడే సమగ్రమైన, ఆధారాల ఆధారితమైన విధానాన్ని మేం అందిస్తున్నాం" అని ఒయాసిస్ ఫెర్టిలిటీ సీఈఓ పుష్కరాజ్ షెనాయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డి సిపి రాములుతో పాటు ట్రాఫిక్ పోలీస్ శాఖ నుండి 50 మంది సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.

# సాంకేతిక విద్యకు శక్తివంతమైన వేదికగా శివ శివాని శాఖ

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : శివశివాని విద్యాసంస్థలు సోమాజిగూడలో నూతన శాఖను ప్రారంబించి విద్యారంగంలో తన విశిష్ట స్థానాన్ని మరింత బలపరిచింది. జయ గార్డెన్ ఎదురుగా ఈ శాఖను స్థాపించినట్లు సంస్థ గర్వంగా ప్రకటించింది. విద్యా రంగంలో ఆరో దశాబ్దంలో అడుగుపెడుతున్న శివశివాని సంస్థ ఈ కొత్త శాఖతో తన శిక్షణా ప్రమాణాలను పెంపొందిస్తున్నది. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు ఎస్. నిరంజన్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే వై. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంస్థ అధ్యక్షురాలు ఎస్. ఆరతి, కార్యనిర్వాహక అధికారి ఎస్.పి. సంపత్, కళాశాల ప్రిన్సిపాల్ వి. సారికా రాజ్, అధ్యాపక బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు ఈ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడిన ఎంపీ ఎస్. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ "ఇప్పటి కాలంలో సాంకేతిక విద్య అనేది యువతకు భవిష్యత్తును రూపొందించే ఆయుధం. విద్యాసంస్థలు విద్యార్థులకు కేవలం పుస్తకపఠనమే కాకుండా, జీవన నైపుణ్యాలను అందించేందుకు ప్రయత్నించాలి" అని తెలిపారు. అనంతరం సంస్థ అధ్యక్షురాలు ఎస్. ఆరతి మాట్లాడుతూ "విద్యార్థి కేంద్రిత విధానంతో శిక్షణ కార్యక్రమాలు రూపొందించాం. ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఉన్నతిపరమైన పోటీ పరీక్షలకు బేస్ కోచింగ్, పరిశ్రమ అనుభవానికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నాం. యువతను సమాజాన్ని నడిపించే నాయకులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వి. సారికా రాజ్



మాట్లాడుతూ "ఈ శాఖ ద్వారా అందుబాటులో ఉండే కోర్సుల్లో, నిర్వహణ శాస్త్రంలో ప్రత్యేకత కలిగిన బీబీఏ (వాణిజ్య విశ్లేషణ, ఆర్థిక వ్యవహారాలు, మార్కెట్ వ్యూహాలు, మానవ వనరులు, చిల్లర నిర్వహణ), బీఎస్సీ (కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం), బీకామ్ (గణక అనువర్తనాలు, వాణిజ్య విశ్లేషణ), బీసీఏ (సాధారణ) వంటి కోర్సులు ఉన్నాయి. అన్ని వర్గాల విద్యార్థులకు అధునాతన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం" అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల పరిసరాలను పరిశీలించిన అతిథులు, విద్యా వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం అధ్యాపకులతో విద్యార్థులు ముఖాముఖీగా చర్చలు జరిపారు.

# ఆరోగ్య దిశగా పరుగులు ఐడిఎల్ 5కె, 10కె రన్‌కు విశేష స్పందన



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఆరోగ్య స్ఫూర్తికి ఆదర్శంగా నిలుస్తూ, నగరంలోని అశోక వన్ మాల్ ఆధ్వర్యంలో ఐడిఎల్ 5కె మరియు 10కె పరుగుల పోటీ ఘనంగా నిర్వహించబడింది. డెకాథ్లాన్ సహ భాగస్వామిగా ఉన్న ఈ కార్యక్రమం మాల్ ప్రాంగణం నుంచి ప్రారంభమై, సమీప సరస్సు పక్కన ప్రణాళికాబద్ధంగా నిర్వర్తించబడింది. ఈ పోటీల్లో అనేక విభాగాల్లో వేలాది మంది పాల్గొన్నారు. అమెచ్యూర్ రన్నర్లు, ప్రొఫెషనల్ అథ్లెట్లు, కార్పొరేట్ ఉద్యోగులు, యువత, మహిళలు, వృద్ధులూ సహా సమాజంలోని అన్ని వర్గాలవారు తమ ఉత్సాహాన్ని వెల్లగక్కారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని నినాదంగా మలచుకుని ప్రతి ఒక్కరూ పరిమితులను దాటి పరుగులు తీశారు. పురుషుల విభాగంలో మొహమ్మద్ షరీఫ్, మహిళల విభాగంలో అంజలి తొలి స్థానాన్ని దక్కించుకున్నారు. వీరికి డెకాథ్లాన్ షూస్ బహుమతిగా అందించబడినవి. రెండో స్థానాల్లో నిలిచిన మనోజ్, సౌజన్యకు డెకాథ్లాన్ టీషర్టులు ప్రోత్సాహకంగా ఇచ్చారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ రిఫ్రెష్‌మెంట్లు అందజేయడం ద్వారా నిర్వాహకులు మరింత ఆదరణను చాటారు. ఈ సందర్భంగా అశోక డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. జైదీప్ రెడ్డి మాట్లాడుతూ "ఫిట్‌నెస్, శ్రేయస్సు, సామాజిక అనుసంధానం ఇవన్నీ సమగ్ర అభివృద్ధికి పునాదులు. ఈ రన్ ద్వారా నూతన శక్తిని అందించగలిగినందుకు సంతోషంగా ఉంది. ఇటువంటి ఆరోగ్యకర కార్యక్రమాలకు మేము ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటాము" అని తెలిపారు. సమాజాన్ని ఆరోగ్యంగా, చైతన్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం, ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించింది. పాల్గొన్న వారందరిలో ఫిట్‌నెస్ పట్ల మక్కువ పెరిగిందని నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.

## నిరుపయోగంగా మారిన మదీనాగూడ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్

### బోయిని మహేష్ యాదవ్





మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ రహదారిలో పాదచారుల భద్రతకు నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి సమస్యలను బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ సిటీలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిరుపయోగంగా మారుతున్నాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో లిఫ్ట్ లు, ఎస్కలేటర్లు లేకపోవటం, కొన్నింటిలో ఎస్కలేటర్లు, లిఫ్ట్ ఉన్నా.. అవి పనిచేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. కొన్నిచోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు బస్టాండ్లకి దూరంగా ఉండటం, కొన్నింటిని తాగుబోతులు, భిక్షాటనలకు అడ్డాగా మార్చుకోవడంతో వాటి మీదుగా వెళ్లేందుకు జనాలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు.కొన్ని చోట్ల మెట్లు సరిగ్గా లేక కిందపడతామేమోనని భయంతో వెళ్లేందుకు జనం జంకుతున్నారు అని అన్నారు. ప్రస్తుతం సిటీలో 20కి మించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఉన్నప్పటికీ ఈ ఉన్న కొన్నింటిని కూడా సరిగా మెయింటెయిన్ చేయకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఇది జీహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యమా లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్మమా అని ప్రశ్నించారు. కొన్ని చోట్ల ఎస్కలేటర్లు, లిఫ్ట్ ఉన్నా అవి పని చేయకపోవడంతో మెట్లు ఎక్కి దిగేందుకు జనం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో రోడ్డుపై వెహికల్స్ రద్దీ ఎక్కువగా ఉన్నా రిస్క్ చేసి మరీ రోడ్డు దాటే పరిస్థితి ఏర్పడిందని, ఫుట్ఓవర్ బ్రిడ్జి నిర్వహణ చాలా దారుణంగా ఉందని, ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోవడంతో ముక్కు మూసుకొని నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇకనైనా జీహెచ్ఎంసి అధికారులు, ప్రభుత్వం మేలుకొని ఈ సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని, లేని పక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్, నవీన్, రంజిత్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చక్కటి శుభారంభానికి వేదిక కేఫ్ స్టోరీ : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రతీరోజు చక్కటి శుభారంభానికి వేదిక కేఫ్ స్టోరీ నిలవాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ సుచిత్రా చౌరస్తాలో బిఆర్ఎస్ యూత్ నాయకులు కె.జి.గిరి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేఫ్ స్టోరీని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, కుత్బుల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ కె.ఎం.గౌరిష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీరోజు చక్కటి శుభారంభానికి వేదిక కేఫ్ స్టోరీ నిలవాలని, మధురమైన కాఫీ, స్నాక్స్ ను వినియోగదారులకు అందిస్తూ దినదినాభివృాఎద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, రాజు ఎషబోయిన తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు వివాహ వార్షికోత్సవ సందర్భంగా న్యూ జెర్సీలోని గురువాయూరప్ప ఆలయంలో శ్రీకృష్ణుని దర్శించుకున్నారు.

# మంత్రి పదవుల్లో బంజారాలకు అన్యాయం

## తెలంగాణ గిరిజనుల మేధావుల ఫోరం



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : బంజారాలకు డిప్యూటీ స్పీకర్ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి పదవీ కూడా ఇవ్వాలని తెలంగాణ గిరిజనుల మేధావుల ఫోరం విజ్ఞప్తి చేసింది. బంజారా గిరిజనులు ఎదుర్కొంటున్నా సమస్యలపై లకిడికపుల్ లోని ఓ హోటల్ లో ఫోరం అధ్యక్షుడు డాక్టర్ ధనుంజయ్ నాయక్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరి చరణ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఫోరం అధ్యక్షుడు ధనుంజయ్ మాట్లాడుతూ ప్రత్యేక ఎస్టి కమిషన్ ఏర్పాటు చేసి తండా డెవలప్మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి పదవి ఇవ్వకపోవడంతో బంజారా సమాజంలో తీవ్రమైన నిరాశ అసంతృప్తి ఉందన్నారు. కాంగ్రెస్ ని అధికారంలో తీసుకొచ్చింది బంజారాలేనని సేవాలాల్ జయంతి రోజు స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. అన్ని పార్టీల బంజారా ప్రజా ప్రతినిధులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ రవీంద్రనాయక్, టిఆర్ఎస్ ప్రకాష్ రాథోడ్, రిటైర్డ్ జెటిసి పాండురంగ నాయక్, డాక్టర్ వెంకటేష్ చౌహన్, డాక్టర్ రాజేష్ నాయక్, రిటైర్డ్ సిటిఓ భీమ్లా, ప్రొఫెసర్లు రెడ్యా నాయక్, బీమా నాయక్, రిటైర్డ్ ట్రైబల్ కమిషనర్ లక్ష్మణ్ నాయక్, టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.ధనుంజయ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిధుల కోసం ఎదురుచూపులు ఆందోళనలో విద్యార్థుల భవిష్యత్తు

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ బకాయిలు విడుదల చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థులకు సేవలందిస్తున్న ప్రైవేట్ బాస్ పాఠశాలలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. గత రెండేళ్లుగా మంజూరు కావలసిన రూ.150 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి రాకపోవడంతో విద్యాబోధన సాగించలేని పరిస్థితులు నెలకొన్నాయని బాస్ (బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) రాష్ట్ర కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు వీరన్న, ప్రధాన కార్యదర్శి శేఖర్ రావు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా దళిత, గిరిజన పేద విద్యార్థులకు విద్య అందించడమే లక్ష్యంగా ఈ పాఠశాలలు పనిచేస్తున్నాయి. ఈ వ్యవస్థలో పాఠశాలల్లో అభ్యసించినవారిలో అనేకమంది ఐపీఎస్, ఐఆర్ఎస్ స్థాయికి ఎదిగారు. అలాంటి పాఠశాలలు నేడు మూతపడే ప్రమాదంలో ఉన్నాయి అని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 180 పాఠశాలల్లో 26 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, ప్రతి మూడు నెలలకోసారి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాల్సి ఉన్నప్పటికీ, గత రెండేళ్లుగా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. ఈ నిధుల రాకతో పాఠశాలల నిర్వహణ అసాధ్యమవుతోంది. ఉపాధ్యాయులు జీతాలు లేక కొలువులు వదిలేస్తున్నారు.



విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడుతోంది అని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరాన్ని ప్రారంభించాలంటే ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని, లేకపోతే పాఠశాలల మూతల కారణంగా వేలాది పేద విద్యార్థులు చదువుకి దూరమవుతారని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే, ఉద్యమానికి దిగుతామన్న హెచ్చరిక కూడా ఈ సమావేశంలో వెలువడింది. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, రాజీ రెడ్డి, దేవేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, జయశంకర్ గౌడ్, అభిలాష్, ఆశి రెడ్డి, నరేష్ రెడ్డి, డాక్టర్ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమనగర్ బస్తీలో ఉచిత మెగా వైద్య శిబిరం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారా హిల్స్ డివిజన్లోని ప్రేమనగర్ బస్తీలో ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసర్చ్ సెంటర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సంఘం మరియు జై జవాన్ జై కిసాన్ యువజన సంఘం లు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. శిబిరంలో జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, ప్రసూతి, చిన్నపిల్లల స్పెషలిస్టులు పాల్గొని రోగులను పరిశీలించి ఉచిత మందులు అందించారు. రక్తపరీక్షలు, షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించబడ్డాయి. మొత్తం 160 మంది రోగులు ఈ వైద్య శిభిరం నుంచి లబ్ధి పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పంచాయతీ కమిటీ చైర్మన్ వెంకటేశం హాజరై, ఇలాంటి శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయి, అని తెలిపారు. క్యాంపు కోఆర్డినేటర్ నితిన్ సింగ్, శిబిరాన్ని తరచుగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కే భగవాన్ దాస్, గనుముల రామచందర్, గట్టుపల్లి సుధీర్ కుమార్, కె.ఆర్. నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

## శ్రీ రాధికా సంగీత నృత్య అకాడమీ ఆధ్వర్యంలో నెలనెలా కళారాధన

రవీంద్రభారతి, మేజర్ న్యూస్: తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏ.ఆర్.ఐ.ఏ.యూనివర్సిటీ మ్యూజిక్ ప్రొఫెసర్ డా. శేషులత విశ్వనాథ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ రాధికా సంగీత నృత్య అకాడమీ ఆధ్వర్యంలో నెల నెలా కళారాధన 39వ సంచిక సంగీతం, నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతి లోని సమావేశం మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డా. శేషులత విశ్వనాథ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు చిన్నతనం నుంచి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాలని సూచించారు. రామ రామని దేశవ్యాప్తంగా మార్మోగించాలని సూచించారు. రాధికా సంగీత నృత్య అకాడమీ విద్యార్థులను సంగీత, కళా రంగంలో ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సభకు ముందు సంగీత కళాశాల ఆలపించిన సంగీత



భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు కర్ణాటక సంగీత గురువుబోనాల రాధాకృష్ణ శ్రీఅన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు కర్ణాటక సంగీత గురువు ప్రణవ్, పసుమర్తి సాయి, నర్సింహ, నాట్యరత్న మాధభూషిణి రమణీ సిద్ధి పాల్గొన్నారు.

## డా.వోలేటికి 'ద్వానా' స్మారక పురస్కారం...



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సాహితీవేత్త డా.ద్వానాశాస్త్రి 78వ జయంతి సభ త్యాగరాయగానసభలో జరిగింది. ప్రముఖ సాహితీవేత్త డా.వోలేటి పార్వతీశంకు 'కిన్నెర ద్వానాశాస్త్రి స్మారక పురస్కారాన్ని ప్రదానం చేసి ఆత్మీయంగా సత్కరించారు. ఓలేటి దంపతులు ఈ సత్కారం పొందారు.ప్రభుత్వ పూర్వ సలహాదారు డా.కేవీరమణాచారి,జర్నలిస్టు జి.వల్లీశ్వర్, నేటినిజం సంపాదకులు బైస దేవదాసు,ద్వాదశి శశికాంత్ ద్వానా కుమారుడు పాల్గొన్నారు. డా.ద్వానా సాహితీసేవను, ఓలేటి సాహిత్యప్రతిభను వక్తలు కొనియాడారు.

## ఆకట్టుకున్న మహతి వీణాకచేరి



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ : మహతి వీణ విద్యాలయం వార్షికోత్సవం సందర్భంగా 'వీణ కచేరి సరస్వతి వందన' పేరిట వీణ కచేరి రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్యాగరాయ గానసభ స్థాపకులు, ఓరుగంటి ఆనంద్ మోహన్, వైణిక చక్రవర్తి డి. శ్రీనివాస్, విద్వాన్ మణి ఈమని కళ్యాణ లక్ష్మీనారాయణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మైథిలి కిడంబి విద్యాలయం స్థాపించి మొదటి వార్షికోత్సవ వేడుకలను దిగ్విజయంగా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. సంగీత రంగంలో విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సభకు ముందు సంగీత కళాకారులు దివ్య గాయత్రి, మనస్విని, మేఘనా, తేజస్విని, శేషు మణి,శారద, కవిత భవాన, శ్రీహిత హర్షిత మనోజ్ఞ అలేఖ్య, కార్తీక్ లు ముందుగా సరస్వతీ నమోస్తుతే, మహా గణపతిమ్ తో కర్ణాటక సంగీత కచేరిని ప్రారంభించి మోహన కళ్యాణి, తిలానాతో ఉత్సాహభరితంగా ముగించారు.మృదంగంపై విద్యాసాగర్, రిథమ్ ప్యాడ్స్ పై శివరాం అనుసంధానం అందించారు. కార్యక్రమంలో మైతిలి,కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం విజయ్ కుమార్ తదితరులుపాల్గొన్నారు.

## చిలకలగూడాలో అనుమతులు లేని ఆరున్నర అంగుళాల బోర్.. స్థానికుల ఫిర్యాదులను పట్టించుకోని అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలోని చిలకల గూడా, మైలార్గడ్డ, అక్రమ కట్టడాలకు, అక్రమ బోర్ లకు నిలయంగా మారింది. చిలకలగూడాలో ఆరున్నర అంగులాల పరిమితులు లేని బోర్ వేశారని స్థానికులు ముషీరా బాద్ ఎమ్మార్వో కు ఫోన్ చేస్తే ఎత్తడం లేదని ఫిర్యాదు చేస్తున్నారు. బోర్ నిర్వాహకులు మాత్రం నేను ప్రొఫెసర్నని నేను ఆన్లైన్లో బోర్కు అనుమ తులు తీసుకున్నానని తెలిపారు. ఆరున్నర అంగుళాల బోర్ అనుమ తులు రాక ముందే స్థానిక సంబంధిత అధికారులతో ముందే కుమ్మక్కై రెండవ శనివారం కావడంతో ఇష్టానుసారంగా పెద్ద బోర్ను వేశారని స్థానికులు తెలిపారు. ఈ అనుమతులు లేని బోర్పై సంబంధిత ఎమ్మార్వో అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# భారత రాజ్యాంగాన్ని అందరూ చదవాలి : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట్ రెడ్డి కాలనీకి చెందిన దివ్యాంగుడు శివరాజ్ భారత రాజ్యాంగం, హక్కులు, ఆదేశిక సూత్రాలు, చిన్న రాష్ట్రాల ఏర్పాటు అభివృద్ధి, పార్లమెంట్, చట్ట సభలు తదితర విషయాలపై పాలిటి పుస్తకాన్ని రూపొందించగా.. న్యూ ఎడిషన్ 2025 పుస్తకాన్ని దివ్యాంగుడు శివరాజ్ తో కలిసి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఆధ్వర్యంలో కొత్తపేటలోని వి ఎం హోమ్ లో బట్టి విక్రమార్క ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మధుయాష్కి గౌడులు మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ కులంకషంగా చదివి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకొని తమ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దివ్యాంగుడు శివరాజ్ భారత రాజ్యాంగం హక్కులు ఆదేశిక సూత్రాలు తదితర విషయాలను వివరంగా ఆ బుక్ లో పొందుపరచడం చాలా సంతోషకరమని అన్నారు. శివరాజును ప్రత్యేకంగా అభినందించారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని కూడా సూచించారు. శివరాజ్ ఇలాంటి పుస్తకాలు మరిన్ని తీసుకువచ్చి సమాజానికి చదివించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రోడ్డు ట్రాన్స్పోర్ట్ డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నాయకులు దీప భాస్కర్ రెడ్డి, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ధ్యానాంజనేయ ఆలయ డైరెక్టర్ పూల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

**- ఆదరణ ఫౌండేషన్ రాందేవ్ ఆసుపత్రి సంయుక్తంగా వైద్య శిబిరం**

**- విశేష ఆదరణతో హర్షం వ్యక్తం చేసిన పిల్లల తల్లిదండ్రులు**





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సమాజానికి నిస్వార్థంగా సేవలు అందించడంలో రాందేవ్ ఆస్పత్రి ముందుంటుందని రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు అన్నారు. ఆదివారం ఆదరణ ఫౌండేషన్ (స్వచ్ఛంద సంస్థ) సహకారంతో రాందేవ్ ఆసుపత్రిలో ఒకటి నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రాందేవ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ లక్ష్మీ కమలాకర్ లో అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు జనరల్ స్క్రీనింగ్, ఐ చెకప్, ఇతర వ్యాధులను గుర్తించడానికి రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు మాట్లాడుతూ చిరుప్రాయంలోనే పిల్లలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండడానికి వైద్య శిబిరంలో పలు పరీక్షలు నిర్వహించి పిల్లలకు రోగాల పట్ల అప్రమత్తత ఉండడానికి డాక్టర్లచే పలు సూచనలు చేయించడం జరిగిందన్నారు. పిల్లల వైద్య శిబిరానికి ఆదరణ ఫౌండేషన్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అరగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ రాందేవ్ ఆస్పత్రి వైద్యరంగంలో అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో రాందేవ్ హాస్పటల్ డాక్టర్ సునీత, డాటర్ శృతి, డాక్టర్ మణి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సుమిత్ర, కల్పన మంతెన, లీలా సృజన లు వైద్య సేవలందించారు. కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ కోశాధికారి భాను వర కుమార్, ప్రధాన కార్యదర్శి పి మేరీ జోన్స్, ఎ. అనిషా, ఎ. సన్నీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నివాస హక్కుల నేత అశ్వక్ సంస్మరణ సభ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నివాస హక్కుల నేత అశ్వక్ సంస్మరణ మానవ హక్కుల వేదిక వారి ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ సభలో మానవ హక్కుల వేదిక వ్యవస్థాపకులు జీవన్ కుమార్ మాట్లాడుతూ.. దిగవంత అశ్వక్ దశాబ్దాలుగా నివాస హక్కుల మీద పనిచేశారని, మూసి బచావ్ ఆందోళన్ కి సారిథ్యం వహించారని కొనియాడారు. మలక్పేట లోని మూసా నగర్ బస్తీ నాయకుడి నుంచి నివాస హక్కుల నేతగా ఎదిగారని, బస్తీ సమస్యల పట్ల వివిధ వేదికలపై ప్రాతినిధ్యం వహిస్తూ పట్టణ సమస్యలపై తీవ్రంగా పోరాడారని తెలిపారు. మాంట్ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ సంస్థ ప్రతినిధి హైమ నగరంలోని నివాస హక్కుల ప్రస్తుత పరిస్థితుల గురించి, నివాస హక్కుల సాధనలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరించారు. అమన్వేదిక వ్యవస్థాపకులు అనురాధ మాట్లాడుతూ, పట్టణ సమస్యలలో వీధి బాలలు పడే ఇబ్బందులు, బాల కార్మికుల గురించి వివరించారు. పట్టణంలోని చిన్న పిల్లల విషయం పెద్దగా ప్రాధాన్యం పొందడం లేదని దీనివల్ల వచ్చే తరం నష్టపోయే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. యుగంతర్ సంస్థ నుండి కరీం అన్సారి మాట్లాడుతూ.. ప్రస్తుతం హైదరాబాద్లోని యువత ఎదుర్కొంటున్న సమస్యల కారణంగా పాలకుల నిర్లక్ష్యం వల్ల చాలామంది యువత నేరారోపణలకు గురి అవుతున్న సంగతి వివరించారు. మానవ హక్కుల వేదిక హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో వసంత లక్ష్మి , వెంకటనారాయణ నగరంలోని ఇతర ప్రముఖ సామాజికవేత్తలు పాల్గొన్నారు.

# శైలజామిత్ర కవితల పూలతోట..'నానీల సాక్షిగా'!




ముషీరాబాద్,మేజర్న్యూస్ ః శైలజామిత్ర11 కవితాసంపుటాలు,4కథానికల సంపుటాలు,4నవలలు రచించారు. అనువాదాలు,వ్యాసాలు,సమీక్షలు రాసారు.చేయితిరిగిన రచయిత్రి. భావాలను కవిత్వంగా మలచడం ఆమెకు వెన్నతోపెట్టిన విద్య!.45పేజీల్లో పేజీకి 3 నానీల చొప్పున 135నానీలను ఓ పూల గుచ్ఛంగా మన మందుంచారు శైలజామిత్ర.జీవితాన్ని తానెలా చూస్తుందో ఈ కవిత్వం మనకు తెలియజేస్తుంది.లోతైన భావాలు, తాత్వికత, అక్షరాల నిండా కవిత్వం,ఆరబోసిన మనసు ఈమె సొంతం.సుమారు 50కు పైగా నానీలు మన వెంటపడేలా ఉన్నాయి.స్నేహితురాలు కస్తూరి అలివేణికి ఈ కవిత్వాన్ని అంకితమిచ్చారు కవయిత్రి. నానీల తండ్రి డా.ఎన్.గోపి మెచ్చుకునే కవిత్వం ఇది!ఆత్మలు /ముడుచుకుని పడుకున్నాయి/అక్షరాల ఆకారంలో(పేజీ8),కంటిపాపకు నిత్యం/జలకాలాట/అవును/అది స్త్రీ నేత్రం మరి(పేజీ10),పక్షి /ఆకాశం పైన /కవిత్వం రాస్తోంది/వస్తువు స్వేచ్ఛ(పేజీ14),ఒక రాణికోసం/వందమంది పోరాటం/ఎదురు చూపుల్లో /నగరం బస్సు(పేజీ27),బంధాలన్నీ /గాజు బొమ్మల్లాంటివి/షోకేసులో తప్ప/బయట పనికిరావు(పేజీ34),నీ బాల్యన్నంతా/కార్పొరేట్ పరం చేసాను/కన్నతండ్రీ /నన్ను క్షమిస్తావా(పేజీ45),కవిత్వానికి /కొలమానాలు లేవు/పది మంది/మోత కూలీలుంటే చాలు(పేజీ52)...ఇలా శైలజా మిత్ర కవిత్వం మనల్ని మురిపిస్తుంది.జీవితంలో మనుషుల నైజాన్ని.పచ్చినిజాలను శైలజామిత్ర కవిత్వం చేసిన తీరు గొప్పగా ఉంది!!మనల్ని మనకు చూపులే కవిత్వం మన ఎదుట నిలుస్తుంది!!

# వనస్థలిపురం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్లో 14 నుండి 22 జూన్ వరకు వెండి ఆభరణాల ప్రదర్శన



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వనస్థలిపురం షో రూంలో వెండి ఆభరణాలు - వెండి వస్తువుల ప్రదర్శన జరుగనుంది. ఈ ప్రదర్శనను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మేనేజ్మెంట్ టీం మెంబర్స్ శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో భాగంగా వెండి సామాగ్రి, పట్టీల పై 25 శాతం వరకు తగ్గింపు, వెండి ఆభరణాల విలువపై 10 శాతం వరకు తగ్గింపును వినియోగదారులు పొందవచ్చున్నారు. ఈ ప్రదర్శన కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వనస్థలిపురం షోరూంలో జూన్ 14వ తేదీ నుండి 22వ తేదీ వరకు మాత్రమే నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుందన్నారు. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాలం ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటపుడు బంగారానికి వంద శాతం విలువ, బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు వజ్రాల మార్పిడిపై వంద శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్యుఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ, జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణములు, బై బ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ, బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిదులు తెలిపారు.

# 'కళాకదంబం' ..నృత్యం..నాటిక...పాటలు!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః సింధు కళాసంధ్య-సాంస్కృతిక నిలయం (వ్యవస్థాపకులు-రవి) ఆధ్వర్యంలో 'కళాకదంబం' పేరుతో సినీసంగీత విభావరి జరిగింది. ప్రవాహమే గంగా ప్రవాహమే..జిందగీ ఇంతిహా లేది హై..శీర్షికన తెలుగు హిందీ పాటల పండుగ జరిగింది.ఈ వేడుక త్యాగరాయగానసభలో జరిగింది.ప్రేమ రుతువు - నాటికను ఈ సందర్భంగా ప్రదర్శించారు. తారాగణం -జే.రామారావు,రవి,మాధవి,పూజిత,కార్తీక్,జశ్వంత్రాణా ఈ నాటికలో నటించారు.డా.ఓలేటి పార్వతీశం,డా.కోట్ల హనుమంతరావు, డా.సంగనభట్ల నరసయ్య,జి.సత్యనారాయణలు అతిథులుగా హాజరయ్యారు. పాటలు పాడిన వారు-రవి, కోటేశ్వరరావు, మోహన్చారి, శివాజీ, రామలక్ష్మి, కామేశ్వరి, సరోజ,శివరమ్య,,లక్ష్మీగోపాల్, పద్మావతి పాటలను పాడారు. మోహన్క్రిష్ణ, శివరమ్య యాంకరింగ్చేసారు.శీర్షిక చే శ్రీవెంకటేశ్వరవైభవం,శ్రీమార్కండేయ చరిత్ర నృత్యాంశాలను ప్రదర్శించారు.

# ప్రేమే జీవన మాధుర్యం! : గోపరాజు రవి



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ప్రేమే జీవన మాధుర్యమని బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి తెలుగు రాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోపరాజు రవి పేర్కొన్నారు. మారిన వయసు వికసించిన సొగసు అల్లరి చూపుల నవ్వులు ప్రకృతి అందాన్ని తలదన్నేలా ప్రేమ వర్ధిల్లుతుందన్నారు. బాల్యం బాలసరస్వతి లాంటిదన్నారు. బాలసరస్వతి వీణాధారిణి చదువుల తల్లి జ్ఞాన సరస్వతి నీ విజ్ఞానం అమోఘమని కీర్తించడం బాల్యం చదువుల వికాసమే అన్నారు. యవ్వనపు చూపులు ఎవరికోసం?ఆ అమాయకత్వం ఎందుకోసమో అని విస్మయం చెందుతామన్నారు. రవివర్మ గీసిన పవిత్ర చిత్రమని ఆకర్షణ బలమై మనిషిని విస్మయ పరుస్తుందన్నారు గోపరాజు రవి.ఎదురు చూసి వెదురులా మారడం నిరీక్షణ ఓ బాధ అని అన్నారు. నిండుమనసు మపి పూసికంటే ప్రేమలెలా వికసిస్తాయని ప్రశ్నించారు. భారతీయ మహిళ సహజమైన అందమని ,కానీ ఆధునిక పోకడలతో కట్టుబొట్టు మార్చి అందం కనుమరుగు అవుతుందన్నారు. ప్రేమ మనిషికి అమతం ,ఔషధఅని గోపరాజు రవి పేర్కొన్నారు.

# సిద్ శ్రీరామ్‌కు గద్దర్ ఫిల్మ్ అవార్డు

## - 'నిజమే నే చెబుతున్నా' పాటకు ఈ అవార్డు



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం ఇటీవల అందజేసిన గద్దర్ ఫిల్మ్ అవార్డులలో సిద్ శ్రీరామ్ ఆలపించిన 'నిజమే నే చెబుతున్నా' పాటకు ఉత్తమ నేపథ్య గాయకుడు అవార్డు లభించింది. ఈ అవార్డు అందుకున్న సందర్భంగా సిద్ శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగు ప్రేక్షకులు నన్ను తమలో ఒకరిగా భావించి చూపిస్తున్న ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడిగా అవార్డు అందుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తెలుగులో పాటలు పాడటం ఆరంభించి దశాబ్దం అయిందన్నారు. 'ఊరు పేరు భైరవకోన' చిత్రం 2024లో విడుదలైంది. అందులో ఈ పాట భారీ విజయం సాధించింది. అద్భుతమైన సాహిత్యం, హృదయాన్ని హత్తుకునే స్వరం ఈ పాటను అత్యుత్తమంగా నిలిపింది. దీనిని యూట్యూబ్‌లో 174 మిలియన్లకు పైగా చూశారు. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ విప్లవ కవి గద్దర్ పేరు మీద ఏర్పాటు చేశారు. ఈ అవార్డులను తెలుగు సినిమా పరిశ్రమలో విశేషంగా నిలిచిన సినిమాలు, నటీనటులు, ఇతర విభాగాలను గౌరవించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్‌కు తెలుగు సినీ పరిశ్రమకు చెందిన అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. సిద్ శ్రీరామ్ ఈ సంవత్సరంలో తన కొత్త మ్యూజిక్ వెంచర్ ది హైబ్రిడిస్ట్ (వార్నర్ మ్యూజిక్ ఇండియాతో కలిసి) రెండు సింగిల్స్ విడుదల చేశారు. అందులో ఒకటి శివనార్ అనే భక్తి గీతం, రెండోది కన్నే / ఎన్ కథా అనే తెలుగు, తమిళంలో విడుదల చేశారు. ఈ రెండు గీతాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# ఉద్యోగులను సత్కరిస్తూ ఫాదర్స్ డే వేడుకలు నిర్వహించిన బృహస్పతి టెక్నాలజీస్




హైదరాబాద్, మేజర్ న్యూస్ : సీసీటీవీ నిఘా మరియు ఐటీ సొల్యూషన్స్‌లో అగ్రగామి సంస్థ అయిన బృహస్పతి టెక్నాలజీస్, తమ కార్యాలయంలో ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించింది. ఉద్యోగులైన తండ్రులు తమ కుటుంబాలకు, వృత్తి జీవితానికి అందించే ప్రేమ, నిబద్ధత, మరియు బలాన్ని గుర్తిస్తూ, అభినందిస్తూ ఈ హృదయపూర్వక కార్యక్రమాన్ని చేపట్టింది.

ఈ సందర్భంగా బృహస్పతి టెక్నాలజీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాజశేఖర్ పాపోలు మాట్లాడుతూ, "ప్రతి కుటుంబంలోనూ తండ్రులు తరచుగా బలానికి మూలస్తంభంగా నిలుస్తారు. బృహస్పతి టెక్నాలజీస్‌లో, మేము మా ఉద్యోగులను కేవలం నిపుణులుగానే కాకుండా, కార్యాలయానికి మించి అర్థవంతమైన పాత్రలు పోషించే వ్యక్తులుగా కూడా గౌరవిస్తాము. తండ్రులుగా ఉన్న మా ఉద్యోగులతో ఈ వేడుక జరుపుకోవడం ద్వారా వారు పనిలో, ఇంట్లో చేసే ప్రతిదానికీ మా ప్రశంసలను తెలియజేస్తున్నాము" అని అన్నారు.

హెచ్ఆర్ మేనేజర్ రేషల్ హెచ్. మెల్కర్ మాట్లాడుతూ, "కార్యాలయం భావోద్వేగాలతో, ఆత్మీయ అనుబంధాలతో నిండి ఉండటం చూడటం ఎంతో ఆనందంగా ఉంది. మా ఉద్యోగులు తండ్రులుగా తమ పాత్ర గురించి గర్వపడాలని మేము కోరుకున్నాము. ఉద్యోగ హోదాల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించడం ఎంత ముఖ్యమో ఈ వేడుక మనందరికీ గుర్తు చేసింది" అని తెలిపారు.కేక్ కటింగ్ వేడుకతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా తండ్రులుగా ఉన్న ఉద్యోగులకు బహుమతులను అందజేశారు, ఇది ఈ రోజును మరింత గుర్తుండిపోయేలా చేసింది.వ్యక్తిగత మైలురాళ్లను, కుటుంబ విలువలను గుర్తించి, గౌరవించే "ప్రజలే ముందు" అనే సంస్కృతిని నిర్మించడంలో బృహస్పతి టెక్నాలజీస్ యొక్క నిరంతర నిబద్ధతను ఈ వేడుక ప్రతిబింబిస్తుంది.

## సీనియర్ సిటిజన్ల సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్:సీనియర్ సిటిజన్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నాచారం హెచ్ ఎంటీ కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కోదండ రామ్ హజరైనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడు తూ.. సీనియర్ సిటిజన్ లు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షు డు నరహింహ,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,ఎల్లారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకు లు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ వేదికపై భారత ప్యాకేజింగ్ ప్రతిభ




సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారత్‌కు చెందిన ప్రముఖ ప్యాకేజింగ్ నిపుణుడు చక్రవర్తి ఏ.వి.పి.ఎస్., థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ రౌండ్‌టేబుల్ సమావేశంలో కీలక ప్రసంగం చేశారు."ఆసియాలో ఆహార ప్యాకేజింగ్ పరిశ్రమలో స్థిరమైన అభివృద్ధిని వేగవంతం చేయడం" అనే థీమ్‌తో జరిగిన ఈ సమావేశంలో, ఆయన ప్యాకేజింగ్‌ను ఖర్చు కాకుండా విలువను కాపాడే సాధనంగా చూడాలన్నారు.భారత్ పంట కోత అనంతరం 30% వరకు ఆహారం కోల్పోతుందని చెబుతూ, తగిన ప్యాకేజింగ్, హ్యాండ్లింగ్ లోపాలు, కోల్డ్ చైన్ లో గ్యాప్లు ఈ నష్టానికి కారణమని వివరించారు. అరటి నారు, అరేకా ఆకు, చెరకు బాగాస్ వంటి ప్రకృతి ఆధారిత ప్యాకేజింగ్ ఆవిష్కరణలు భారత్ నుంచి విశ్వవ్యాప్త గుర్తింపు పొందుతున్నాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో యు.ఎన్.ఐ.డీ.వో , డబ్ల్యు .పి. ఓ. మరియు నెదర్లాండ్స్‌కు చెందిన వాగెనింగెన్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా రూపొందించిన నావిగేటింగ్ ది ఫుడ్ లాస్ అండ్ వేస్ట్ పారడాక్స్ (Navigating the Food Loss and Waste Paradox ) అనే నివేది కను విడుదల చేశారు. చక్రవర్తి వ్యాఖ్యలు భారత ప్యాకేజింగ్ రంగానికి గ్లోబల్ వేదికపై గుర్తింపు తీసుకొచ్చాయని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# విలువైన కథలు రాసిన 'కటుకోజ్వల'




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కటుకోజ్వల ఆనందాచారి మంచి కవి. ఇటీవల కథలు రాస్తూ తన అభ్యుదయ భావాలను, సమాజాన్ని విలువలతో చూడటం నేర్పించే కథలను రాసారు. గస్సాల్ -శీర్షికన 14కథలతో కథాసంకలనం తీసుకువచ్చారు తాజాగా. ఈ కథలు వివిధ పత్రికల్లో ప్రచురింపబడటమేగాక పలు సంస్థలు నిర్వహించిన పోటీల్లో నిలిచి గెలిచిన కథలు కావడం విశేషం.గస్సాల్ , లచ్చిమి, చెత్తను పారేయాలి, రాణిజీవన గమనం, ఆకాశం మారలే దృశ్యమూ మారలే! తదితర కథలు రాసారు. మానీయకథలు ఇవన్నీ.గస్సాల్ కథలో ఓ యువతి ఓ అరుదైన వృత్తిని ఎలా ఆహ్వానించింది. ఆర్ద్రంగా చూపారు.పల్లె నుండి పట్నానికి చేరిన సంతానం ఎలా ఆధునికతను ఆవాహనం చేసుకున్న తీరును లచ్చిమి కథలో చెప్పారు. అలవాటైన పల్లె వాతావరణంను తల్లిదండ్రులు మరవలేని తనాన్ని చూపారు.కులమనేది చెత్త అని చెబుతూ చెత్తను పారేయాలి కథలో చెప్పారు.కరోనాతో ఇంట్లో జరిగే పరిణామాలను ,పరిస్థితులను ఎలా ఎదుర్కొన్నారో రాణిజీవన గమనంలో తెలిపారు రచయిత.లాకప్‌డెత్ , దళిత మహిళ చావు పై 'ఆకాశం మారలే, దృశ్యమూ మారలే!'-కథలో చెప్పిన తీరు మన మనసును మూగను చేస్తుంది దుఃఖం వస్తుంది.నిరుద్యోగి వెతలను ,రాజకీయ నాయకుల ద్వంద్వ వైఖరులను ప్రతిస్పందన కథలో చెప్పారు కటుకోజ్వల.సామాజిక బాధ్యతతో, విలువలను, జీవితసారాన్ని, అభ్యుదయాన్ని జీవితంలో ఎలా అనుసరించవచ్చునో ఈ కథలు చెబుతున్నాయి. విలువైన కథలు రాసారు ఆనందాచారి. నిరంతరం సాహిత్య అధ్యయనం అలవాటుగా ఉన్న ఆనందాచారి మంచి కథలను సాహితీప్రపంచానికి అందించారు!




డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా ఎల్బీ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మధు యాస్కి గౌడ్ తో కల్సి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , రోడ్ కార్పొరేషన్ చైర్మన్ మాల్ రెడ్డి రామ్ రెడ్డి , కందికంటి శ్రీధర్ గౌడ్ , ప్రవీణ్ రెడ్డి, రోహిత్, నరేందర్, శ్రీనాథ్, వెంకట్ తదితరులు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# బాలాజీ భవన్‌లో యోగా దినోత్సవం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్.: తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో యోగదినోత్సవంను హిమాయత్ నగర్ లోని బాలాజీ భవన్ లో నిర్వహించారు. ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి పతంజలి యోగ కేంద్రం యోగ గురువు శివ శంకర్ శిక్షణలో పలువురు యోగాసనాలను అభ్యసించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సహాయకార్యనిర్వాహ్నాధికారి రమేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి స్వామి వారికీ పూజ కార్యక్రమం తో యోగకార్యక్రమంను ప్రారంభించారు.

# గ్లెనె గల్స్ ఆసుపత్రిలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

## 154వ సారి రక్తదానం చేసిన డా. మార్కండేయులు



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్‌లోని గ్లెనెగల్స్ అవేర్ ఆసుపత్రి లో ఉచిత మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పర్యావరణ ప్రేమికులు, సామాజిక సేవకులు డా. మార్కండేయులు ప్రోత్సాహంతో వైద్య బృందం, ఇతర ఉద్యోగులు కూడా ముందుకు వచ్చి తమ వంతు బాధ్యతగా ఈ రక్త దాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మార్కండేయులు మాట్లాడుతూ రక్తదానం అత్యవసర సమయాల్లో ఎంతో మంది ప్రాణాలు కాపాడే మహాదానం అని అభిప్రాయం వ్యక్తం చేశారు. రక్తదానం చేయడం వల్ల రక్తదాతకు కూడా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని రక్తదానం 18 నుంచి 65 సంవత్సరాల వారు ఎవరైనా చేయవచ్చని, బరువు 45 కిలోల కన్నా తక్కువ ఉండకూడదని, వైరల్, బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వంటివి ఉండకూడదని తెలిపారు. ఏవైనా టీకాలు చేయించుకొని ఉంటే నాలుగు వారాల తరువాత రక్తదానం చేయాలన్నారు. అధిక రక్త పోటు, గుండె జబ్బులు, కాన్సర్, కిడ్నీ జబ్బులు, మధుమేహం వంటివి ఉన్న వారు రక్తదానం చేయవద్దని డాక్టర్ మార్కండేయులు సూచించారు. గర్భస్రావమైన ఆరు నెలల వరకు రక్తం ఇవ్వద్దన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మార్కండేయులుతో పాటు గ్లెనెగల్స్ అవేర్ ఆసుపత్రి సి.ఓ డాక్టర్ సుధీర్‌ప్రసాద్, డాక్టర్ మురళీశ్వర్, డాక్టర్ శ్రీనివాసచారి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్:అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శివసాయినగర్ పేస్ –3 సంక్షేమ సంఘం ప్రతినిధులు, చర్లపల్లి కాలనీల సమాఖ్య (సిసిఎస్) ఆధ్వర్యంలో ఆదివారం ఏఎస్ రావునగర్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలుసుకొని వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్ని డివిజన్ లలోని కాలనీలు, బస్తీలలో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర సదుపాయాలు కల్పనకు తాను ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కుషాయిగూడ పోచమ్మ గుడి డిమార్ట్ శివ సాయి నగర్ వాసవి శివానగర్ రహదారి లో రూ 6 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులు పూర్త యిన వెంటనే రోడ్డు నిర్మాణం చపడతామన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, నేమురి మహేష్ గౌడ్, రాములు, పురుషోత్తం రెడ్డి, ఉపేందర్, సత్యంయాదవ్, సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## మాజీమంత్రి సముద్రాల వేణుగోపాల చారి






రవీంద్ర భారతి, మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నేడు వాతావరణ కాలుష్యం పెరుగుతోందని దానివల్ల పలు ఉపద్రవాలు సంభవించి కోట్ల జీవులకు ప్రాణ హాని కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సముద్రాల వేణుగోపాలచారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జయ జయహే తెలంగాణా గీతం నేడు తెలంగాణ నేల పై నిత్యం ప్రతిధ్వనిస్తుందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి లో వాతావరణ పరిశుభ్యం పర్యావరణ పరిరక్షణ కూడా భాగమేనన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. ప్రజలకు అవగాహనతో పాటు చైతన్యవంతులను చేస్తుందన్నారు. భారత్ వరల్డ్ రికార్డ్స్ స్థాపకుడు రమణా రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. సామాజిక ప్రయోజన కార్యక్రమాలు కళలు ద్వారా ప్రచారం చేయాలని కోరారు. అనంతరం నాట్య గురువులు శ్రీపాద, ధనలక్ష్మి, కళ్యాణి శేఖర్, అనుష, నేహా పట్నాయక్, తేజశ్రీ తదితరులు సంగీత గురువులు కళ్యాణి భువనేశ్వరి,శిరీష రమణి తదితరులు శిష్య బృందం తెలంగాణ ఉద్యమ పర్యావరణ పరిరక్షణ ప్రబోధిత జానపద శాస్త్రీయ, సాంప్రదాయ నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో జబర్దస్త్ నటులు పటాస్ ప్రవీణ్ గడ్డం నవీన్, సంఘ సేవకుడు కదిరి వెంకట రమణ రావు, చకిలం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దక్షత సమితి విద్యా సంస్థలో బీబీఏ కోర్సు ప్రారంభం



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : సుమన్ జూనియర్ కళాశాల, వి.డి. బజాజ్ మహిళా డిగ్రీ కళాశాల, బన్సీ లాల్ మలానీ నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఎ) కోర్సును ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా సుధా దేవ్ జీ వర్మ, డాక్టర్ వి. ఎస్. అళగు వర్మిని, మనీషా సాబూ, టెక్ మహీంద్రా చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ పల్లవి కటియార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా దక్షత సమితి కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సరోజ్ బజాజ్ మాట్లాడుతూ మహిళా దక్షత సమితి కమిటీ విద్యా సంస్థలో బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఎ) కోర్సును ప్రారంభించడం ఒక చారిత్రాత్మక క్షణం అన్నారు. ఇది తమకు అపారమైన గర్వం, ఆనందం కలిగించే విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ రాకుమారి, సుశీల పాటిల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించాలి

## కోట నీలిమా



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసి సమర్థవంతంగా నిర్వహించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు,సనత్నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ డా.కోట నీలిమ అన్నారు.బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి నూతన ఈఓ గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ గౌడ్ ఆదివారం డా.కోట నీలిమ ను అమీర్ పేట కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు.నీలిమ ను శాలువా,పూలమాలతో సత్కరించి ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డా.నీలిమ ఈఓ కు శుభాకాంక్షలు తెలియజేశారు. జూలై ఒక్కటవ తేదీన జరిగే ఎల్లమ్మ తల్లి కళ్యాణానికి లక్షలాదిమంది భక్తులు హాజరవుతారని,వారి సౌకర్యార్థం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని డా. నీలిమ సూచించారు.ఈ కార్యక్రమంలో అమీర్పేట డివిజన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయం

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించడమే తమ ధ్యేయమని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# చేతివృత్తుల రంగానికి ఆది పురుషులు విశ్వకర్మ : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : చేతివృత్తుల రంగానికి ఆది పురుషులు విశ్వకర్మ అని, స్వాయంభువ మన్వంతరంలో దేవశిల్పిగా సంభావించే విశ్వకర్మ తన హస్త నైపుణ్యం, బుద్ధి కుశలతతో వివిధ రకాల వస్తువులు తయారు చేసేవాడు. సమస్త కళలకు, వస్తువులకు మూల పురుషుడు అని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 129 సూరారం కాలనీ డివిజన్ సూరారం గ్రామంలోని విశ్వకర్మ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ ప్రాచీన శిల్పకళకు ఆధ్యుడని అన్నారు. ప్రతీ సంవత్సరం విశ్వకర్మ జయంతి కుత్బుల్లాపూర్ లో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి. హేమలతా సురేష్ రెడ్డి, విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం, పోచమ్మ దేవాలయం చైర్మన్ ఎస్.జీవన్ రెడ్డి, శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు పి.కృష్ణమాచారి, కార్యనిర్వాహక అధ్యక్షులు కమ్మరి లక్ష్మణా చారి, సమ్మి రెడ్డి, వాసుగుప్త, పెంటాచారి, సోమచారి, రామాచారి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కనకచారి, కస్తూరి బాల్ రాజ్, కమలాకర్, ఏవీ శేషా చారి, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

SARASWATHI SIKSHA SAMITHI
GROUP OF SCHOOLS
High Mount Junior College for Girls
ADMISSIONS ARE OPEN
HIGH MOUNT HIGH SCHOOL
R.K. Pet,Mangalhat & Jali
BALAJI MEMORIAL HIGH SCHOOL
Sitarambagh & Jhirra
L.B. ACADEMY SCHOOL
BALAJI KIDS JYOTHI MEMORIAL
g.s.,Aghapura,Mangalhat,Hyderabad
WANTED TRAINED AND UNTRAINED TEACHERS
CONTACT No. 9000088933 & 8639931540.....

